1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 326 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 24 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 326 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 24 November 2025 PAGES : 8 PRICE : 3/-

## భారత్ ఒక హిందూ దేశం: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 23)

భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు.

"ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు.భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు.పౌరులందరూ ధర్మం, -మిగతా 2లో

## చండీగఢ్ పంజాబ్‌దే.. ఏకమైన ఆప్, కాంగ్రెస్, అకాలీదళ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 23)

పంజాబ్, హరియాణా సంయుక్త రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లును పంజాబ్‌లోని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది.

ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ , -మిగతా 2లో

## రాయలసీమకు అసలు ద్రోహి జగనే

ఎపెక్స్ కౌన్సిల్‌లో అన్యాయం చేస్తుంటే ఎందుకు పెదవి విప్పలేదు?




(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 23)

'ఆంధ్రప్రదేశ్‌కు నీటి కేటాయింపులను తిరిగి సమీక్షించేలా దారుణమైన అన్యాయం చేస్తుంటే.. ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఒక్క మాటైనా మాట్లాడారా జగన్? ఆ సమావేశంలో పెదవి విప్పకుండా ఇంత దారుణమైన అన్యాయం చేసింది మీరు కాదా? తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ తమకు అనుకూలమైన డిమాండ్లు చేశారు. ఆ భేటీలో కేంద్ర మంత్రి, కేసీఆర్, మీరూ ఉన్నారు. -మిగతా 2లో

# మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

- పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ




(షణ్ముఖ వెలుగు,పుట్టపర్తి,నవంబర్ 23)

శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. -మిగతా 2లో

## జీ-20లో సరికొత్త డిజిటల్ కూటమిని ప్రతిపాదించిన ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 23)



జీ-20 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ భారత్, బ్రెజిల్, సౌత్ ఆఫ్రికాతో కూడిన ఇబ్సా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఆయన నేడు జోహెన్నస్‌బర్గ్‌లో బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధినేతలు లూల డిసిల్వా, సిరిల్ రామఫోసాతో భేటీ అయ్యారు.

ఈ కొత్త కూటమిలో భాగంగా యూపీఐ, కోవిన్, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను పంచుకోవడం వంటి అంశాలున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఇబ్సా నిధి అంశం కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఇప్పటికే ఈ నిధులతో 40 దేశాల్లో విద్యా, వైద్యం, మహిళాభివృద్ధి, సౌరవిద్యుత్తు వంటి అంశాలపై పనిచేయడాన్ని మోదీ అభినందించారు. అంతేకాదు.. ఇబ్సా కూటమి ఐరాస భద్రతా మండలి వంటి ప్రపంచ స్థాయి సంస్థల్లో మార్పులు రావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

## ఆరు నెలల్లోగా రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

స్వార్థం కోసం కొందరు చెప్పే మాటలు నమ్మొద్దు: త్రిసభ్య కమిటీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 23)

రాజధాని రైతుల సమస్యలను ఆరు నెలల్లోగా పరిష్కరిస్తామని త్రిసభ్య కమిటీ హామీ ఇచ్చింది. స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలు నమ్మొద్దని, రెండు వారాలకోసారి సమావేశమై రైతుల సమస్యలను పరిష్కరించేలా ముందుకెళతామని స్పష్టం చేసింది. రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ రాయపూడి ఏపీ సీఆర్డీఏ



కార్యాలయంలో శనివారం సమావేశమైంది. కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ్‌తేజ, గుత్తేదారులు, -మిగతా 2లో

## సత్యసాయి లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు




(షణ్ముఖ వెలుగు,పుట్టపర్తి,నవంబర్ 23)

సత్యసాయిబాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచవ్యాప్తమయ్యాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు."సత్యసాయి సేవామార్గానికి ప్రతిరూపంగా నిలిచారు. పేదలకు నిస్వార్థ సేవలు అందించారు. మానవ సేవే మాధవ సేవ అని నమ్మి ఆచరించారు. ఆయన ప్రపంచమంతా ప్రేమను పంచారు. లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారు. తన సేవల ద్వారా ఎంతో మందికి తాగునీరు అందించారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించి పేదలకు వైద్యమందించారు. తమిళనాడులో తాగునీటి సదుపాయం కల్పించి ప్రజల దాహార్తిని తీర్చారు. దేశవిదేశాల్లో సత్యసాయి సిద్ధాంతాలు అమలవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో సత్యసాయి ట్రస్టు సేవలందిస్తోంది. దీనికి లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు" అని ఉపరాష్ట్రపతి అన్నారు.

## పుట్టపర్తిలో మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్.. వెల్లువెత్తిన వినతులు



(షణ్ముఖ వెలుగు,పుట్టపర్తి,నవంబర్ 23)

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో 74వ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసేందుకు శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుంచి సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారి సమస్యలను ఓపికగా విని వినతిపత్రాలు స్వీకరించారు.ప్రజాదర్బార్‌లో పలువురు తమ గోడును మంత్రి ముందు వెళ్లబోసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రోద్బలంతో తనపై అక్రమ కేసులు బనాయించారని, వాటిని ఎత్తివేయాలని ముదిగుబ్బ మండలానికి చెందిన డి. లోకేశ్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చెన్నేకొత్తపల్లిలో తాను కొనుగోలు చేసిన ఇంటి స్థలాన్ని వైసీపీ నేతల అండతో కబ్జా చేశారని -మిగతా 2లో

## వైకాపా పాలనలో మైనింగ్ రంగం నాశనం మంత్రి కొల్లు రవీంద్ర

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 23)

ఏపీ మైనింగ్ రంగాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఒంగోలులో మైనింగ్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వైకాపా పాలనలో మైనింగ్ రంగాన్ని నాశనం -మిగతా 2లో



# పలనాటి వీరుల తిరణాళ్ల సందర్భంగా 4,000 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ

శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, కారంపూడి, నవంబర్ 23)

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో వీరుల తిరుణాళ్ల సందర్భంగా శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ, ఫౌండర్ భవిరిశెట్టి రామారావు పర్యవేక్షణలో దాతల సహాయంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పల్నాటి వీరుల తిరణాల విచ్చేసిన వీరాచారవంతులు, భక్తజనులు, కారంపూడి మండలంలోని ప్రజలు, పట్టణ ప్రజలు అందరూ అన్న ప్రసాద భోజనాల కార్యక్రమంలో సుమారుగా 4,000 మంది పై చిలుకు వచ్చిన వారందరికీ దాతల సహాయంతో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో వాసవి దేవస్థాన అధ్యక్షుడు మధు హనుమంతరావు, కమిటీ పాలకవర్గం, నాగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ యక్కల శ్రీనివాసరావు, మండల సంఘం అధ్యక్షులు ఎస్విఆర్ కృష్ణ, కమిటీ సభ్యులు, యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల సాయి, కమిటీ సభ్యులు, వాసవి జాగృతి అధ్యక్షులు కరాలపాటి నారాయణ, కమిటీ సభ్యులు, వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు గుండా మల్లేశ్వరి, కమిటీ సభ్యులు, శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు, వ్యాపారవర్గాల వారు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్, స్టాఫ్, కారంపూడి మండల, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు.

సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు.

సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు.

నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు.

ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## చండీగఢ్ పంజాబ్‌దే.. ఏకమైన ఆప్, కాంగ్రెస్, అకాలీదళ్

కాంగ్రెస్ , అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్ స్పందిస్తూ భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చండీగఢ్ గతంలో, ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా పంజాబ్‌లోని విడదీయరాని భాగమని పేర్కొన్నారు. ఈ నగరాన్ని నిర్మించేందుకు తమ గ్రామాలను నాశనం చేశారన్నారు. పంజాబ్‌కు దానిపై హక్కు ఉందని వెల్లడించారు. ఆ నగరాన్ని తాము ఏమాత్రం వదులుకోమని.. అవసరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఆప్ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని అభివర్ణించారు. నియంతృత్వం ఎదుట పంజాబ్ ఏనాడు తలవంచలేదని చరిత్ర చెబుతోందని పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని.. దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర భాజపా నాయకులు పంజాబ్ పక్షాన ఉంటారో.. కేంద్రం తరపున ఉంటారో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. ఇక అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు.

**మధ్యవర్తిత్వమే అత్యుత్తమ వివాద పరిష్కార మార్గం**

కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రానుంది. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమణ్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి.

## పుట్టపర్తిలో మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్.. వెల్లువెత్తిన వినతులు

మాకర్లకుంటపల్లికి చెందిన టి. నాగభూషణం మంత్రికి ఫిర్యాదు చేశారు.

వీరితో పాటు భవన నిర్మాణ కార్మికుడినైన తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ఆదుకోవాలని బుక్కపట్నం వాసి రామాంజనేయులు కోరారు. ఎంఏ, బీఈడీ పూర్తి చేసిన తనకు ఎండోమెంట్ కార్యాలయంలో ఉద్యోగం కల్పించాలని పుట్టపర్తికి చెందిన జయలక్ష్మి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులన్నింటినీ పరిశీలించి, తగిన చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ వారికి భరోసా ఇచ్చారు.

## వైకాపా పాలనలో మైనింగ్ రంగం నాశనం మంత్రి కొల్లు రవీంద్ర

చేశారని ఆరోపించారు. క్రిటికల్స్ మినరల్స్ కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్నారు. విశాఖ కేంద్రంగా ఒక్క రోజులోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్లు పేర్కొన్నారు. గూగుల్ సంస్థ ఏపీలో రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడం సీఎం చంద్రబాబు బ్రాండ్ వల్లే సాధ్యమైందని కొనియాడారు. చట్టాల్లో మార్పులు చేసి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చినట్లు వివరించారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు.

## ఆరు నెలల్లోగా రాజధాని రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

రైతు ఐకాస నేతలు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరిగిందని అధికారులను పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు. వారు చెప్పిన సమాధానాలపై రైతుల అభిప్రాయాలను తీసుకున్నారు. కమిటీ సభ్యులు చర్చించిన అంశాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నిర్దిష్ట కాలపరిమితితో పరిష్కారం: రైతుల సమస్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. భూములిచ్చిన రైతులకు 98% ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు. జరీబు భూముల గుర్తింపు, గ్రామకంఠాల సమస్యను 30 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. లంక, ఎసైన్డ్ భూముల సమస్యలపై న్యాయవివాదాలు ఉన్నందున 90 రోజుల్లో పరిష్కరించడానికి చొరవ చూపుతామన్నారు. 25 గ్రామాల పరిధిలో మౌలికవసతుల కల్పనకు డిసెంబరులో డీపీఆర్ తయారుచేసి జనవరిలో పనులు ప్రారంభించి జూన్ నాటికి పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిలో రైతుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయని, 719 ఎకరాలకే ప్లాట్లు కేటాయించాల్సి ఉందన్నారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ రాజధాని లేఔట్లలో సరిహద్దు రాళ్లు, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ, మల్కాపురం, లింగాయపాలెంలో శ్మశానాల ఏర్పాటు సాకారం కానున్నాయన్నారు. ఎసైన్డ్ భూముల రైతులను మోసగించేలా జగన్, ఆయన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సమస్యలు తలెత్తాయని.. ఫిబ్రవరి నెలాఖరుకల్లా పరిష్కారమవుతాయని వివరించారు.

## భారత్ ఒక హిందూ దేశం: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

## రాయలసీమకు అసలు ద్రోహి జగనే

విభజన చట్టం ప్రకారం ఇలా తిరిగి సమీక్షించే అధికారం లేదు అని ఒక్క మాట ఆనాడు మాట్లాడారా? మా ప్రభుత్వమేదో నీటి కేటాయింపులకు అన్యాయం చేస్తోందని విమర్శిస్తూ, లేఖలు రాస్తున్నారు. రాయలసీమకు అసలు ద్రోహి మీరు కాదా?" అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కృష్ణా జలాలకు సంబంధించి ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రభుత్వం సరిగా వాదించడం లేదని, సాక్షి ఎ.కె.గోయల్ ప్రమాణపత్రం సరిగా లేదంటూ జగన్ రాసిన లేఖపై మంత్రి స్పందించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

# పట్టణంలో వివిధ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 23)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం మార్కాపురం పట్టణంలో వివిధ కార్యక్రమల్లో పాల్గొన్నారు. మార్కాపురం పట్టణంలోని 17వ వార్డులో గత ఆరేళ్ల నుంచి బోరు పనిచేయక ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతుంటే దాన్ని తిరిగి సరి చేయించి కొంత పైప్ లైన్ వేయించి ఆదివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బటన్ నొక్కి ప్రజలకు త్రాగునీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వారి స్వగృహం వద్ద పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, ఇమామ్‌లు, మౌజన్‌లు ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కొన్ని మసీదులకు అధికారికంగా రిజిస్ట్రేషన్లు లేవని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అప్పటికప్పుడే రెవెన్యూ యంత్రాంగంతో మాట్లాడి అవసరమైన సాయం చేయాలని ఆదేశించారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ తమ ముస్లింలకు ఏ సమస్య వచ్చినా నాటి నుండి నేటి వరకు అర్ధరాత్రి వచ్చి ఏ సమస్య ఉన్న వెంటనే స్పందించి సమస్యను కందుల నారాయణరెడ్డి పరిష్కరిస్తారని అన్నారు. మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ హోటల్ ఎదురు గుంటక కేశవరెడ్డి నూతన భవన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్కాపురం పట్టణంలో బి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వెన్న వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్లో జరిగిన సకళ వారి నిశ్చితార్థం మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన టంగుటూరి వారి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వెంకీచ్చమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన పెంచికల వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం పట్టణంలోని ఎన్ఎస్ నగర్‌లో ఉన్న సత్య సాయి మందిరంలో శ్రీ సత్య సాయి బాబా స్వామి శత జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.











మార్కాపురం పట్టణంలో స్వగృహం వద్ద కొనకనమిట్ల మండలంలోని గుర్రాలమడుగు పంచాయతీకి చెందిన బోయిన ఏడుకొండలు రూ.40 వేలు చెక్కును సీఎం సహాయనిధి నుండి అందించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ నాదెండ్ల సుబ్రహ్మణ్యం ఇటీవల శివైక్యం చెందారు. వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.





షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా బి ఉమామహేశ్వర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్23)**

బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా నియమించబడ్డారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఎస్పీగా ఉన్న వి హర్షవర్ధన్ రాజు డిసెంబర్ 2 వరకు సెలవులో ఉన్నారు. ఈ సమయంలో బాపట్ల జిల్లా ఎస్పీగా ఉన్న బి ఉమామహేశ్వర్ ప్రకాశం జిల్లాకు ఇన్‌చార్జ్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

# ప్రైవేటీకరణతో ఆరోగ్య భద్రత కరువు

## కోటి సంతకాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 23)**



ప్రభుత్వ వైద్య కళాశాలలను చంద్రబాబు సర్కారు ప్రైవేటీకరణ చేస్తూ పేదలకు ఆరోగ్య భద్రత లేకుండా చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి అన్నా రాంబాబు పేర్కొన్నారు. మార్కాపురం పట్టణంలోని 8వ బ్లాకు నందు ఆదివారం సాయంత్రం రాష్ట్ర మైనార్టీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషీర్ అలీ బేగ్ అధ్యక్షులతో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంగా చంద్రబాబు ప్రభుత్వం ప్రజారోగ్య రంగాన్ని దెబ్బతీస్తోందన్నారు. ప్రతి జిల్లాకు బోధనాస్పత్రి ఉండాలనే సంకల్పంతో జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన వైద్య కళాశాలలను పీపీపీ విధానంతో ప్రైవేట్ పరం చేస్తూ తమ బినామీలకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు.

**కోవిడ్ సంక్షోభంలోనూ వెనకడుగు వేయలేదు**
**రాష్ట్ర మైనార్టీ ఫైనాన్షియల్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీ బేగ్**



ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం చేపట్టిన మెడికల్ కళాశాలల నిర్మాణ పనుల విషయంలో జగన్మోహన్‌రెడ్డి వెనకడుగు వేయలేదని షంషీర్ అలీ బెగ్ పేర్కొన్నారు. ప్రజా వైద్యం ప్రజల హక్కని ప్రజల ఆస్తులు ప్రజలకే చెందాలి తప్ప ప్రైవేట్ వ్యక్తుల పరం చేస్తామం టే పార్టీ చూస్తూ ఊరుకోదని తెలిపారు. ఐదేళ్ల పాలనలో జగన్మోహన్రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తే సీఎం చంద్రబాబు మాత్రం వైద్య రంగాన్ని ప్రైవేట్ పరం చేసి నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్యాన్ని దూరం చేస్తున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. ఇప్పటికై నా ముఖ్య మంత్రి చంద్రబాబు స్పందించి ప్రభుత్వ వైద్య కళా శాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసం హరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు షేక్ సలీం, మార్కాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, టౌన్ మహిళా అధ్యక్షురాలు వనజాక్షి, ఏఎంసి మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మార్కాపురం మండల కన్వీనర్ చెంచిరెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణ, ఉత్తంకుమార్, వార్డు ఇన్చార్జి, వార్డ్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)

# ప్రతి ఆదివారం హ్యాపీ సండే

## సాంస్కృతి కార్యక్రమాల ప్రదర్శించే కళాకారులు మున్సిపల్ కమిషనర్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 23)**

హ్యాపీ సండే కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక బాపట్ల పట్టణం, బావ నారాయణ స్వామి ఆలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే, సంతోషం సందడి, ఆరోగ్యం, ఆనందం కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమంలో పట్టణ ప్రజలు భాగస్వామి కావాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్‌తో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని అందులో భాగంగా హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇకపై పట్టణంలో ప్రతి ఆదివారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల బాలబాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయని తెలిపారు. రానున్న ఆదివారం రోజు సాంస్కృతి కార్యక్రమాల లో పాల్గొనదలచిన బాలబాలికలు ముందుగానే మున్సిపల్ కమిషనర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న వివిధ రకాల కళారూపాలను ప్రదర్శించుకొనడానికి హ్యాపీ సండే కార్యక్రమం మంచి వేదికని తెలిపారు. ఇక్కడ ప్రదర్శించిన (తరువాయి 4లో...)

# 26 జిల్లాల్లో గనులశాఖ కార్యాలయాలను నిర్మిస్తాం

## రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**






రాష్ట్రంలో 26 జిల్లాల్లో గనులశాఖ కార్యాలయాలను నిర్మిస్తామని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం స్థానిక దక్షిణ బైపాస్ రోడ్డు వద్ద 2.14కోట్ల రూపాయలతో నిర్మించనున్న నూతన కార్యాలయానికి రాష్ట్ర గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిగా ప్రకాశం జిల్లా ఒంగోలులో గనులశాఖ కార్యాలయాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఒంగోలులో నిర్మించే గనుల శాఖ కార్యాలయాన్ని మోడల్ కార్యాలయంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఒంగోలులో 20 సెంట్లు భూమిలో 2కోట్ల14 లక్షలరూపాయల వ్యయంతో సుందరమైన భవనాన్ని నిర్మించడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైనింగ్ పాలసీని అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా తర్వాత రాష్ట్రంలో వైజాగ్‌లో పరిశ్రమలు స్థాపించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అమెరికా తర్వాత గూగుల్ సంస్థ వైజాగ్‌లో పరిశ్రమలను సాధించడానికి ముందుకు వచ్చిందని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన వైజాగ్ పారిశ్రామిక వేత్తల పెట్టుబడుల సదస్సులో 13.5 లక్షల కోట్ల రూపాయలు పెట్టు బడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని ఆయన చెప్పారు. పరిశ్రమల స్థాపన వల్ల 17 లక్షల50వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల వీరాంజ నేయస్వామి మాట్లాడు తూ ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఒంగోలులో పారిశ్రామిక వేత్తలకు అందుబాటు లో గనుల శాఖ కార్యా లయం ఏర్పాటుచేయ దంచాలా సంతోషమని చెప్పారు. ఈ కార్యక్రమంలోఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసు లరెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూత లపాడు శాసనస భ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, (తరువాయి 4లో...)

# అక్రమ కేసులో చెవిరెడ్డి అరెస్టు అన్యాయం

## చెవిరెడ్డి ఇంట ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే

## సాదర స్వాగతం పలికిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటికి ఆదివారం చేరుకున్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇంటిలోకి వెళ్లిన ఎమ్మెల్యే చంద్రశేఖర్ అక్రమ మద్యం కేసు లో అరెస్టయిన చెవిరెడ్డి ఆరోగ్యం, బెయిల్ గురించి ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో నిత్యం ప్రజలకు ఏదో ఒకరకంగా మంచి చేసే ప్రజా నాయకుడు చెవిరెడ్డిని 159 రోజులుగా అక్రమ నిర్బంధంలో పెట్టడం అన్యాయమన్నారు. చెవిరెడ్డిని ఆదరించి అభిమానించే ప్రతి ఒక్కరికీ తెలుసని, అవకాశం వచ్చినపుడు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. చెవిరెడ్డి కుటుం బానికి పార్టీతో పాటు తాము అండగా ఉంటామని వెల్లడిం చారు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యంలా చెవిరెడ్డి బయటకు వస్తారని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ధైర్యం చెప్పారు.



# ప్రైవేటీకరణతో ఆరోగ్య భద్రత కరువు





## జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ హరిబాబు సంతాప సభ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 23)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పొన్నలూరు మండలంలో ఎంఈఓ 2 గా పని చేసిన హరిబాబు గుండెపోటుతో హఠాత్ మరణం మృతి చెందాడు. ఆయనకు సంతాప సభగా తోటి ఉపాధ్యాయులు ఎంఈఓలు, డిఇఓ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా డీఈవో ఏ కిరణ్ కుమార్ మాట్లాడుతూ హరిబాబు ఉత్తిరీత్యా మండలంలో అనేక సేవలు చేశారని , అందరితో స్నేహభావంగా మెలిగేరని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ చంద్రశేఖర మౌళి, ఎంఈఓ రవిచంద్రబాబు, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, టంగుటూరి ఎంఈఓ తన్నీరుబాలాజీ, వల్లివేటి వారి ఎంఈఓ మల్లికార్జున, ఉపాధ్యాయులు, వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో ఎన్‌సీసీ డే వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)

ఎన్‌సిసి డే సందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమనూరి శ్రీ గాయత్రి దేవి శుభాకాంక్షలు తెలియజేశారు. క్విస్ కళాశాలలో 80 మంది కేడెట్‌లతో 34వ బెటాలియన్ ఒంగోలు విభాగం కింద ఎన్‌సీసీ యూనిట్ ఉందన్నారు. రిటైర్డ్ ఆర్మీ అధికారితో కేడెట్‌లకి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. క్రమశిక్షణ, దేశభక్తి, ఐక్యతతో విద్యార్థులు ఉన్నత విలువలతో ఉత్తమ ఫలితాలు సాధించే దిశ గా శిక్షణ అందించటం ద్వారా వరుసగా రెండు సార్లు జాతీయ స్థాయి తలసేనిక క్యాంప్ కి ఎంపిక అయ్యారని చెప్పారు. రైఫిల్ షూటింగ్, ఆబ్స్టకల్ ట్రైనింగ్ లలో ఉత్తమ ప్రతిభ చూపి, వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజ సేవ లో ముందు ఉన్న క్విస్ ఎన్‌సిసి క్యాడెట్స్‌ను ప్రిన్సిపాల్, డాక్టర్ వై వి హనుమంతరావు అభినందించారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 23)

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కేకే కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీభగవాన్ పుట్టపర్తి సత్యసాయిబాబా 100వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ముందుగా సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్ మాట్లాడుతూ సత్య సాయిబాబా బోధనలు యావత్తు దేశానికి తల మాణికమయ్యాయన్నారు. సాయిబాబా ప్రజలకు ప్రేమ, దయ, శాంతి సందేశాలను బోధించిన విధానాలను గుర్తు చేశారు. ప్రజలే కాక, రెవెన్యూ సిబ్బందిలో కూడా ఆధ్యాత్మిక చింతన, సేవాతత్పరత, దయాగుణం లాంటి మంచి గుణాలను అధికంగా అలవర్చుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతేకాక ఆయన ఆధ్యాత్మిక చింతన కలిగిన వ్యక్తిగా, ఎంతోమంది భక్తులకు, పేద బలహీన వర్గాల ప్రజలకు ఆదర్శమూర్తి కావడంతో ఎంతో మంది దేశ, విదేశాల నుండి రాష్ట్రాలను ఏలే మహా నాయకులు కూడా ఈయన నుదర్శించుకుంటారన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ ఎస్ లక్ష్మిరెడ్డి, ఆర్ ఐచరణ్, టైపిస్టు నారాయణరెడ్డి, వీఆర్వోలు, విఆర్ఏలు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం హ్యాపీ సండే



బాల బాలికలకు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని దాని ద్వారా రాష్ట్రస్థాయి లో కూడా పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ల బాల బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పుర ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో నిత్యశ్రీకి ప్రథమ బహుమతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 23)

శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మార్కాపురం పట్టణంలోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్‌లో 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం విభాగంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక మార్కాపురం టౌన్ విలేకరి కుమార్తె నిత్యశ్రీ కి మొదటి బహుమతి లభించింది. ఈ సందర్భంగా మార్కాపురం శ్రీ సత్యసాయి సేవా సమితి సంస్థ వారి ఆధ్వర్యంలో సర్టిఫికెట్, మెమొంటో అందజేశారు.



## 26 జిల్లాల్లో గనులశాఖ కార్యాలయాలను నిర్మిస్తాం



రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలునగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్. రియాజ్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.జె.రాజశేఖర్, గ్రానైట్ పరిశ్రమల యజమానులు శిద్దా సుధీర్, చలువాది బదరినారాయణ, రవి చందర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవా చేయాలి

**సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ భగవాన్ శ్రీ సత్య సాయి మార్గదర్శనం ఆదర్శనీయం**

**భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వేడుకలు అధికారికంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉంది**

**మానవ సేవే... మాధవ సేవ**

**బాబా ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి**


**జిల్లా జాయింట్ కలెక్టర్ భావన**






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 23)


భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం బాపట్ల పట్టణంలోని భీమా వారి వీధి నందు ఉన్న సాయి బాబా ఆలయం లో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ని ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాలన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా సేవలకు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్‌ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వ వ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని తెలిపారు. సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. అంతకు ముందు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. సాయి బాబా భక్తులు భజనలు, భక్తి కీర్తనలు పలువురు సాయి సేవా బృందం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, పిడీలు డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, విజయలక్ష్మి, రాధామాధవి, వెంకటేశ్వరరావు, సాంఘిక సంక్షేమశాఖ డి డి రాజదేబోరా, డిఈఓ పురుషోత్తం, ఆర్డీఓ పి గ్లోరియా, తహశీల్దార్ షేక్ సలీమా, సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రసాద్, సుబ్బారావు, విజయ, లక్ష్మమ్మ, సత్య సాయి సేవా సమితి సభ్యులు, పలువురు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# బండ్లమూడి దాడి బాధితులకేనా ఎస్సీ కమిషన్ పరామర్శ





## బలవన్మరణ బాధితుల్ని కూడా కమిషన్ పరామర్శించాలి
## జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ ఎస్టీ కేసులపై సమీక్ష జరపాలి
## దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)

బండ్లమూడి దాడి ఘటనలో గాయపడ్డ మాదిగలను పరామర్శించేందుకు సోమవారం జిల్లాకు వస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్, జిల్లాలోని బలవన్మరణ మృతుల కుటుంబాలను కూడా పరామర్శించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై అనేకసార్లు అగ్రకులం దాడి చేసిందన్నారు. బాధిత మాదిగలని పరామర్శించేందుకు జిల్లాకు వస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ దగ్గర ఇతర కులాల వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న మాదిగ యువకుల సమాచారం లేదా అని నాగేంద్ర ప్రశ్నించారు. సోమవారం ఉదయం 10 గంటలకు బండ్లమూడి వచ్చి బాధిత మాదిగలను పరామర్శించి నేరుగా తమ స్వగ్రామం తిరువూరుకు వెళ్ళిపోతారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 అక్టోబర్ 27న సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న మాదిగ యువకుడు చింతల శీను కేసులో నిందితులను ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. బల్లికురవ మండలం చిన్న జమ్మలమడక గ్రామానికి చెందిన చింతల శీను భూమిని అధికార పార్టీ అగ్రకుల నాయకులు ఆక్రమించిన భూమి సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు. చింతల శ్రీను మాదిగను పరామర్శించాల్సిన బాధ్యత ఎస్సీ కమిషన్కు లేదా అని నాగేంద్ర ప్రశ్నించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గంలో జరిగిన మాదిగ యువకుడు చింతల శీను బలవన్మరణం కేసులో మృతుడి కుటుంబ సభ్యులను ఎస్సీ కమీషన్ పరామర్శించాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, భూమి సమస్యను పరిష్కరించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ నెలలో బీసీ కులస్తుల దాడి వేధింపులకు గురై బలవన్మరణానికి పాల్పడిన మాదిగ పాస్టర్ ప్రకాశం కుటుంబ సభ్యుల్ని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ పరామర్శించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. క్రైమ్ నెంబర్ 335/25 మాదిగ పాస్టర్ ప్రకాశం బలవన్మరణం కేసులో బాధితులకు ప్రభుత్వం నుండి తక్షణమే రిలీఫ్ ఇప్పించాలని నాగేంద్ర కోరారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో ఇద్దరు అగ్ర కులాల యువతుల మోసానికి, తప్పుడు పోలీస్ కేసు పేరుతో వేధింపులు భరించలేక ఏడాది జనవరి 16న బలవన్మరణానికి పాల్పడిన కందుల ప్రవీణ్ కుటుంబ సభ్యులను కూడా ఎస్సీ కమిషన్ చైర్మన్ పరామర్శించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. కందుల ప్రవీణ్ బలవన్మరణం కేసులో, కలెక్టరేట్కు రిపోర్టు పంపకుండా సంవత్సరం పాటు కాలయాపన చేసి మృతుడి కుటుంబ సభ్యులను వేధించిన నాగులుప్పలపాడు తహసిల్దార్ సస్పెన్షన్ కి ఎస్సీ కమిషన్ సిఫారసు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. మార్టూరు మండలం దేగరమూడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని దౌర్జన్యంగా తొలగించి, ఎస్సీ యువకులపై తప్పుడు కేసు పెట్టి, పోలీస్ స్టేషన్లో ఎస్సీ యువకులను తీవ్రంగా కొట్టి అవమానించిన ఘటనలో మార్టూరు సిఐ శేషగిరితో పాటు స్థానిక టిడిపి నాయకులు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించాలని నీలం నాగేంద్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను డిమాండ్ చేశారు. అమరావతి నుంచి ఒంగోలుకు వచ్చే మార్గమధ్యంలో ఉన్న దేగరమూడి గ్రామాన్ని ఎస్సీ కమిషన్ సందర్శించాలని, అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయాలని నాగేంద్ర కోరారు. తాళ్లూరు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదాము, సుబ్బారావు పై దౌర్జన్యం చేసిన ఎస్ఐ మల్లికార్జునరావు పై ఎస్సీ కమిషన్ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. బండ్లమూడి మాదిగలపై జరిగిన దాడి కేసులో కలెక్టర్ పి. రాజాబాబు చాలా వేగంగా స్పందించారని, దాడి కేసుల్లో రిలీఫ్ జీఓతో సంబంధం లేకుండా, రిలీఫ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కలెక్టర్గా రాజా బాబు తనకున్న విచక్షణ అధికారాన్ని ఉపయోగించి నలుగురు బాధిత మాదిగలకు 1 లక్షా 25 వేల రూపాయలు రిలీఫ్ ను స్వయంగా జాయింట్ కలెక్టర్ ను పంపించి ఇప్పించారన్నారు. కలెక్టర్ రాజాబాబు బండ్లమూడి మాదిగలకు అండగా నిలిచినట్టే, ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కూడా దేగరమూడి, చిన్న జమ్మలమడక, ఉప్పుగుండూరు, కనిగిరి సందర్శించి బాధితులకు అండగా నిలవాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులతో ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు, ఎస్సీ ఎస్టీల భూముల సమస్యలు, స్మశాన సమస్యలు, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ మీద సమీక్ష నిర్వహించాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చాకిచర్ల విద్యార్థి ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 23)

మండలంలోని చాకిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయిజాతీయ స్థాయి పోటీలకు హ్యాండ్ బాల్హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జనార్ధన్‌రావు తెలియజేశారు. ఈ నెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు కర్ణాటకలోని తుమ్మూరులో జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 హ్యాండ్ బాల్ పోటీలకు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సూరగాని గోకుల్ చందు ఎంపికయ్యాడు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు తెనాలిలో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టులో మంచి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల సీనియర్ స్కూల్ అసిస్టెంట్ నారాయణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సుధాకర్‌రావు, గ్రామస్తులు అభినందించారు.

# హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయండి

## ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)

సమాజంలో రోజురోజుకు మహిళలు పై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు పక్షం రోజులపాటు హింసకు వ్యతిరేకంగా జరిగే ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా విస్తృత సమావేశం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు యస్.డి.షర్మిల అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న ఘోరాలు, క్రైమ్ రేటు విపరీతంగా పెరుగుతున్నదని అన్నారు. దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషం ఒక అగాయిత్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించడం, నేరాలపై సమగ్ర విచారణ వేగవంతంగా జరపటం, ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయటం లాంటి చర్యలు చేపట్టడంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ చూపటం లేదని అన్నారు. రాష్ట్రం మద్యం మత్తుపదార్థాలకు నిలయంగా మారిందని, అత్యాచారాలు దాడులు, దౌర్జన్యాలు పెరిగేందుకు ఇవి దారి తీస్తున్నాయని, మద్యం, మత్తు పదార్థాలు నిషేధించి హింసను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార ఉద్యమాన్ని మహిళలపై హింసను వ్యతిరేకించేటువంటి వారందరూ బలపరచాలని, భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఐద్వా జిల్లా నాయకులు జి ఆదిలక్ష్మి, యస్ కె నాగూర్, కే ప్రసన్న, కె రాజేశ్వరి, బి పద్మ, కె ధనలక్ష్మి, పి రత్నం, యస్‌డి ఖాదరున్నీసా, పి రత్తమ్మ, ఎస్‌కె మస్తాన్ బి, పి ప్రేమలత, రమీజ, ఎస్‌డి అమీరున్నీస్సా, ప్రమీల, కె శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సీ సివిల్స్ కోచింగ్

## నవంబర్ 26 లోపు దరఖాస్తులు పంపాలి
## నిరుద్యోగ యువత అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
## అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్, ఐఏఎస్ వి ప్రసన్న వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 23)

ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి ప్రసన్న వెంకటేష్ ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం.విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2025 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

## మన పరిశుభ్రతే - మన ఆరోగ్యం

### గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ఆరోగ్యం కాపాడుకోవడం పై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 23)

గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని దేవాంగ నగర్ నందు జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ప్రజలకు పరిశుభ్రత, పోషకాహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం ప్రాధాన్యతను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ వివరించారు. ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి మనిషి బాధ్యత అని తెలిపారు.రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు పెద్ద ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తాయని పేర్కొన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం, పోషకాహారం తీసుకోవడం, రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం వంటి విషయాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు, శ్వాసకోశ సమస్యలు వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలు, క్యాన్సర్, చర్మం వ్యాధి పరీక్షలు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించుకోవచ్చని, "మన శుభ్రత -మన ఆరోగ్యం" అనే సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, స్థానిక మహిళలు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)

జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ అధికారులు శ్రీ సత్య సాయి బాబా యొక్క శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ సత్య సాయి బాబా యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస వంటి మానవ ధర్మాలను బోధించారని పేర్కొన్నారు. సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు, విద్య, తాగునీటి ప్రాజెక్టులు, పలు సేవా కార్యక్రమాలు అందించడం విశేషమన్నారు. బాబా చూపించిన సేవామార్గం అందరికీ అనుసరణీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ సిఐ దుర్గాప్రసాద్, అర్ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌డిఓ కార్యాలయంలో భగవాన్ సత్య సాయి జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 23)



రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సత్యసాయి జయంతి వేడుకల భాగంగా బద్వేల్‌లోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఆదివారం శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బద్వేల్ డివిజన్ లోని డివిజనల్ స్థాయి శాఖ అధికారులు, ఆర్‌డిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొని సత్యసాయి ట్రస్ట్ సేవలను కొనియాడారు. హాజరయ్యారు.

# బద్దిపూడిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను అభినందించిన నేతలు**
**ప్రజల ఆరోగ్యభద్రతకు చంద్రబాబు పెద్దపీట**
**ప్రతి ఒక్కరికి రూ.25 లక్షల వరకు ఉచితవైద్యం అందించేలా ప్రణాళిక**
**పలు అభివృద్ధి పనులకు హామీ ఇచ్చిన ఎంపీ ప్రభాకర్ రెడ్డి**
**సొంత గ్రామాల్లో సేవలందించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు**






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 23)**

మండలంలోని బద్దిపూడి గ్రామంలో కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లు ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన కూనం వెంకటసుబ్బారెడ్డి 14వ వర్ధంతి, వారి కుమారుడు అనిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కూనం సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం 14 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా వైద్య శిబిరాలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించేలా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూనం అనిల్ రెడ్డి చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు కూడా చేపట్టాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాలు పంచుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడిన వ్యక్తులు, సొంత గ్రామాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందన్నారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. రామకృష్ణాపురం గ్రామం వద్ద పొలాల్లోకి వెళ్లే చప్టా దెబ్బతినడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని, ఆ విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకు వెళ్ళగానే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి 40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. చెమిడిదపాడు గ్రామ సమీపంలో చెరువుఅలుగు నీరు ప్రవహించే టప్పుడల్లా రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు. అక్కడ కూడా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ గారు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గారు తెలిపారు. అలాగే బద్దిపూడి నుంచి మాచవరం వెళ్లే దారిలో ఇలాంటి సమస్య ఉందని సభాముఖంగా ఎమ్మెల్యే విన్నవించగా, అక్కడ కూడా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తప్పక కేటాయిస్తానని ఎంపీ వేమిరెడ్డి గారు హామీ ఇవ్వడంతో ప్రజలంతా చప్పట్లతో సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా ఈ ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమానికి వచ్చిన పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొంత గ్రామంలో ప్రజల కొరకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించిన శ్రీ కూనం రాఘవరెడ్డి మరియు బ్రహ్మానందరెడ్డి లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ముందుగా ఈ ఉచిత వైద్య శిబిరంలో వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు ప్రముఖ వైద్యులు డాక్టర్ కే సీతారామయ్య గారు మరియు డాక్టర్ కే చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో 15 మంది స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని ఉచిత మెడికల్ క్యాంప్ డాక్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ శాసనసభ్యులు శ్రీధర్ బాబు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, సూర్య ప్రకాష్ రెడ్డి పార్టీ నాయకులు అంకమ్మరాజు, ఆదినారాయణ కూనం తాతిరెడ్డి, తిరుపతిరెడ్డి మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన చిట్టెంశెట్టి కృష్ణారావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**

ఒంగోలు పట్టణంలోని బచ్చల బాలయ్య సంజీవమ్మ కళ్యాణ మండపం నందు వధూవరులు చిట్టెంశెట్టి చరణ్ కుమార్, ఉమా గాయత్రిల వివాహం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు తంగేళ్ల నాగభూషణం, వరికుంట్ల రాజా, వరికుంట్ల వెంకటేశ్వర్లు, బోయిల్ల రోషన్ బాబు, ఊటుకూరి ప్రసాద్, వరికుంట్ల హనుమంతరావు, నారాయణ, ఫణి, మాధవి, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు ప్రజాదర్బార్



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 23)**

మండలంలోని ప్రజలకు కనిగిరి ఎమ్మెల్యే ప్రజలకు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కనిగిరి ఆరు మండలాలకు సంబంధించి నిర్వహించబడుతుందని మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున 23 పంచాయతీల్లో గల గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కెఎస్ఎస్ సభ్యులు మీ గ్రామంలో గల ప్రజా సమస్యలను గుర్తించి వారిని రేపు కనిగిరి ఎమ్మెల్యే ఆఫీస్ అమరావతి గ్రౌండ్‌కు ఉదయం 10 గంటలకు తీసుకురావాలని కోరారు. సమస్య ఉన్నవాళ్లు రెండు సెట్లు జెరాక్స్‌లు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు

**కనిగిరి మున్సిపాలిటీలో ఘనంగా నివాళులు**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 23)**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అధికారిక వేడుకల్లో భాగంగా ఆదివారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ భగవాన్ సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య సాయిబాబా బోధనలు, ఆయన చూపిన సేవా మార్గం సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రేమ, సేవ, త్యాగం అనే ఆదర్శాలతో మానవత్వానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ విలువలను తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని చిత్రపటానికి పూలార్చనలు చేసి మౌనం పాటించారు. శాంతియుత, గౌరవప్రదమైన వాతావరణంలో కార్యక్రమం ముగిసింది.

## మనో వికాసానికే విహార యాత్రలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరశింహారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 23)**




విద్యా వైజ్ఞానిక యాత్రలు విద్యార్థుల మనోవికాసానికి ఎంతో దోహద పడతాయని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఆయన తన సొంత నిధులతో విద్యా విహార యాత్రకు పంపేందుకు పాఠశాల వద్ద జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో చిదివే విద్యార్థులకు అప్పుడప్పుడు ఆట విడిదిలా విహార యాత్రలు ఉండాలనే సంకల్పంతో వారిని యాత్రకు పంపడం జరిగిందని అన్నారు. చదువుకున్న వ్యక్తి తన కుంటుంబానికే కాకుండా దేశానికి కూడా ఎంతో ఉపయోగపడతారని, విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచేందుకు, నాయకత్వ లక్షణాలను పటిష్టపరచడానికి, క్రమశిక్షణకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నియోజక వర్గంలో పాఠశాలల మౌళిక వసుతుల కల్పనలోను, సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగు పర్చడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టానని తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన 500 మంది విద్యార్థినులను 10 బస్సుల్లో ఆయన భైరవకోనకు విహార యాత్రకు పంపించారు. టూరుకు వెళ్లిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయన పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అక్కడ కావల్సిన అన్ని రకాల వసతులను ఆయన కల్పించారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులందరికి ఎమ్మెల్యే ఉగ్రనరశింహారెడ్డి తన సొంత నిధులను ఖర్చుచేసి విహార యాత్రకు పంపడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఎమ్మెల్యే ఉగ్రనరశింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం కేవలం 32 మంది విద్యార్థులకు టూరుకు నిధులు మంజూరు చేయగా ఎంఎల్ ఏ ఉగ్ర నరసింహారెడ్డి పాఠశాలలో ఉన్న 700 మంది విద్యార్థులను టూర్కు పంపేందుకు ఏర్పాట్లు చేశారని, అయితే అందులో 500 మంది మాత్రమే విద్యార్థులు హాజరయ్యారని ఆమె తెలిపారు. కొద్ది మంది పిల్లలు టూర్కి వెళితే మిగతా చిన్న పిల్లల మనసు బాధపడుతుందని, అందకే అందరిని విహార యాత్రకు పంపడం, పిల్లలందరికి ఉత్సాహంగా ఉంటుందని ఆయన అన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి స్వామి




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**

ఒంగోలు నగరంలోని సాయి ఐటీఏ ఫంక్షన్ హాల్ నందు మండవ మురళి కుమారుడు, మాకినేని హరిబాబు కుమార్తె నిశ్చాతార్థం కార్యక్రమంలో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, ఉగ్ర నరసింహారెడ్డి, బి ఎన్ విజయ్‌కుమార్, నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), తదితర నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

# ప్రేమ, శాంతి, సేవకు ప్రతిరూపంగా శ్రీసత్య సాయిబాబా నిలిచారు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**

ప్రేమ, శాంతి, సేవకు ప్రతిరూపంగా శ్రీసత్య సాయిబాబా నిలిచారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. సత్యసాయి శత జయంతి వేడుకలు ఆదివారం కలెక్టరేట్లో ఘనంగా జరిగాయి. జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు. ముందుగా సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సత్య సాయి బాబా మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని అన్నారు. విద్య, వైద్యం, మారుమూల ప్రాంతాలకు తాగునీటి సరఫరా వంటి సేవా కార్యక్రమాలకు ఆయన ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని కొనియాడారు. ఎంపీ మాట్లాడుతూ సత్యసాయితో గడిపిన సమయాన్ని జ్ఞాపకం చేసుకున్నారు. 40 ఏళ్ల క్రితమే సత్యసాయితో కలిసి కారులో ఆయన ఆశ్రమాన్ని చూసినట్లు చెప్పారు. దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సత్య సాయి విశిష్ట వ్యక్తిత్వం ద్వారా ప్రపంచం మొత్తానికీ ఆదర్శంగా నిలిచినట్లు పేర్కొన్నారు. సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందారని, అందుకే ఆయన జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భక్తి, సేవాతత్వంతో ప్రజల గుండెల్లో సత్యసాయిబాబా చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కేవలం బోధించడం మాత్రమే కాకుండా ఆచరణలో చూపటం ద్వారా శాంతియుత జీవనంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచినట్లు చెప్పారు. మేయర్ మాట్లాడుతూ ఎవరికీ హాని చేయకుండా ప్రతి ఒక్కరితో ప్రేమపూర్వకంగా వ్యవహరించాలనే సత్యసాయి మార్గం ఎల్లవేళలా ఎంతో విలువైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, దేవదాయ శాఖ అధికారులు, సత్యసాయి సమగ్ర విద్యా కేంద్రం ప్రిన్సిపాల్ అరుణ, సేవా ట్రస్ట్ అధ్యక్షులు శిద్దా సాయిబాబు, కోశాధికారి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి.

# అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపు పై హర్షం వ్యక్తం చేసిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి

### 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కరుణ కుమారి

### మ్యాచ్‌లో కరుణ కుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం

### కరుణ కుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, నవంబర్ 23)**

అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపుపై రాష్ట్ర దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఫైనల్ లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు శుభాకాంక్షలు. జట్టు సభ్యుల సమిష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారు. ఈ మ్యాచ్ లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పంగి కరుణ కుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు. కరుణ కుమారికి సహకరించిన పాఠశాల సిబ్బందికి అభినందనలు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి అన్ని విధాల ప్రోత్సహించాం. ఈ మ్యాచ్ లో కరుణకుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం. విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందనేదానికి ఇదే నిదర్శమని మంత్రి స్వామి అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 23)**

బేస్తవారిపేట గ్రామం జడ్పీ బాయ్స్ హై స్కూల్లో ఆదివారం 1986-1991 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 1986 నుంచి 1991 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత వారికి చదువులు చెప్పిన మాస్టర్ల ను సన్మానం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేటలోని పూర్వ విద్యార్థులు రషీద్, సత్యనారాయణ, మౌలాలి, గురుస్వామి, మట్టా భాస్కర్, ఎంఈఓ మధుసూదన్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ మాధవ్‌కృష్ణ, డ్రాయింగ్ మాస్టర్ రంగాచారి, పిఈటి మాస్టర్ నరసింహారెడ్డి, సైన్స్ మాస్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మార్కాపురం పురపాలక సంఘంలో ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు



**(షణ్ముఖ వెలుగు, , నవంబర్ 23)**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలను మార్కాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్రపటమునకు మార్కాపురం పురపాలక సంఘ కమిషనర్ డివిఎస్ నారాయణరావు పూలమాలవేసి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కమిషనర్ డివిఎస్ నారాయణరావు మాట్లాడుతూ విశ్వశాంతి, సౌభాగ్యం, సకల జనుల, సంతోషం కోసం పరితపించిన సత్య సాయిబాబా వారి సిద్ధాంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి వ్యక్తి ముందుండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాలి కొండయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపాల్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సానికొమ్ము దంపతులు



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 23)**

మండలంలోని హాజీపురం అడ్డరోడ్డులో గల ఆంజనేయ స్వామి తిరుణాళ్ల సందర్భంగా దేవుని దర్శనం చేసుకొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రజనీ దంపతులు, భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజీపురం టిడిపి బూత్ కన్వీనర్ గాయం రామిరెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటి వెంకటసుబ్బయ్య, కూట గుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు.

# కథలను అల్లేస్తాం .. శ్లోకాలను చెప్పేస్తాం

### శ్రీగిరి, చిన్మయ బాలవిహార్ శిక్షణా తరగతులలో ప్రతిభ చాటుతున్న చిన్నారులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం ఏర్పాటైన కార్యక్రమంలో విద్యార్థులు తమ ఊహాశక్తిని ప్రదర్శించి చిట్టి పొట్టి కథలను చెప్పారు. అలాగే భగవద్గీత శ్లోకాలతో పాటు తెలుగు శతక పద్యాలను అప్పగించారు. రామాయణ కథల పుస్తకంలోని చిత్రాలకు అందమైన రంగులు అద్దారు. చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య చిన్నారులలోని ఆసక్తులను గమనిస్తూ వారికి ఉపయోగకరమైన పద్ధతిలో క్రొత్త అంశాలను నేర్పుతున్నారు. విద్యార్థులు కూడా వాటిని ఆసక్తిగా నేర్చుకుంటున్నారు. బాల్య దశ నుండి చిన్నారులకు సరైన శిక్షణ ఇస్తే వారు భావితరం కథకులుగా, రచయితలుగా, గాయకులుగా, మేధావులుగా, చిత్రకారులుగా, సృజన శీలురుగా, కళాకారులుగా రూపొందుతారనే సత్యాన్ని బాల విహార్ శిక్షణా తరగతులు నిరూపిస్తున్నాయి. శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణ తరగతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు, చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర, చైతన్య పర్యవేక్షించారు.

## కొత్తపట్నం పరిధిలో బహిరంగ మద్యం సేవిస్తున్నవారి పై దాడులు

### ఓపెన్ బూజింగ్ స్థలాలు క్లియర్ చేసిన పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, కొత్తపట్నం, నవంబర్ 23)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కొత్తపట్నం పోలీసు స్టేషన్ పరిధిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓపెన్ బూజింగ్ చేసే వారిని గుర్తించి చర్యలు తీసుకొని, అక్కడి బహిరంగ మద్యం సేవన స్థలాలను పూర్తిగా క్లియర్ చేశారు. కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలు ప్రజలకు ఇబ్బందులు, భద్రతా సమస్యలు కలిగిస్తాయని పోలీసులు తెలిపారు. ప్రజల శాంతి భద్రత కోసం ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని చెప్పారు.

## ఖాదర్ బాబా మృతికి ఎపిడబ్ల్యుజెఎఫ్ సంతాపం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**



బేస్తవారపేట మండల ఆంధ్రప్రభ విలేకరి షేక్ ఖాదర్ బాబా (49) మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ చిన్న కరీముల్లా, దాసరి సునీల్ సంతాపం తెలియజేశారు. సుదీర్ఘకాలం వార్త విలేకరిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం ఆంధ్రప్రభలో కొనసాగుతున్నారన్నారు. షేక్ ఖాదర్ బాబా అందరితో కలుపుగోలుగా ఉంటారని, మంచి జర్నలిస్టుగా గుర్తింపు పొందారన్నారు. ఆయన అకాల మరణం ఎంతో బాధాకరమని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. షేక్ ఖాదర్ బాబా కుటుంబానికి ఎపిడబ్ల్యుజెఫ్ అండగా ఉంటుందని వారు తెలియజేశారు.

## 108 హనుమాన్ చాలీసాలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 23)**

కందుకూరు పట్టణంలోని స్కందపురి శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ గురుస్వామి దుడ్డు హనుమద్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి హనుమద్ ప్రసాద్ స్వామి ఎమ్మెల్యే కి స్వామి వారి సింధూరం, అభిషేక గంధం, అభిషేక జలాలతో స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ మాలధారణ స్వాములు ఏర్పాటు చేసిన హనుమత్ చాలీసా కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీరామ భక్త హనుమాన్ ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీ జనార్ధన స్వామిని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు హనుమంతరావుస్వామి, గురు స్వామి గుడి ప్రసాద్, మురారిశెట్టి సుధీర్, చక్కా వెంకట కేశవరావు, స్వాములు పాల్గొన్నారు.

# వాళ్లు మత భావాన్ని ఎక్కిస్తుంటే... సిపిఐ ప్రజా సమస్యలపై పోరాటాలు చేసింది




దేశంలోని ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే లౌకికవాదమే కారణం
హిందూ మతానికి ప్రమాదం బిజెపి, ఆర్ఎస్ఎస్ తోనే వైసీపీ బాటలోనే కూటమి ప్రభుత్వం
డబుల్ ఇంజన్ సర్కార్లో రాష్ట్రానికి ఒదిగింది ఏమీ లేదు అప్పులు తప్ప
దేశ ప్రధాని సైతం రాజకీయ లబ్ధి కోసం దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు
సిపిఐ పోరాటాలను ఓటింగ్‌గా మార్చుకోవాలి
సిపిఐ వంద సంవత్సరాల పండుగను విజయవంతంగా నిర్వహించాలి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 23)**

దేశంలో బిజెపి మత భావాలను ప్రజలలో ఎక్కిస్తుంటే, సిపిఐ మాత్రం ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ఒంగోలు ప్రాంత వర్క్ షాప్ ను ఆదివారం నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు ప్రకాశం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు అధ్యక్షత వహించాలి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హరినాథ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ చరిత్రలో బిజెపి ఏనాడు ప్రజల పక్షాన పోరాడిన సందర్భాలు లేవన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొనగా పోగా, తెల్లవారికి తొత్తులుగా వ్యవహరించారన్నారు. ప్రజా ఉద్యమాలను, స్వాతంత్ర ఉద్యమాన్ని నీరుగార్చెందుకు ప్రయత్నించారన్నారు. సిపిఐ మాత్రం వందేళ్ల చరిత్రలో స్వతంత్ర ఉద్యమంలో పాటుగా, ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన, రైతాంగ పక్షాన, మహిళల పక్షాన, వ్యవసాయ కార్మికుల పక్షాన, పేద ప్రజల పక్షాన ఎన్నో ప్రజా ఉద్యమాలు నడిపి, విజయాలు సాధించిన ఘనత ఉందన్నారు. అయితే నేడు అసలు స్వతంత్ర పోరాటంలోనే పాల్గొనని బిజెపి చరిత్ర మార్చేందుకు ప్రయత్నిస్తుందని, ప్రశ్నించే వారిని దేశద్రోహులు అంటుందన్నారు. సిపిఐ పోరాటాల కారణంగానే దేశంలో అనేక ప్రాజెక్టులు వచ్చాయని, బ్యాంకులు జాతీయ అయ్యాయని, కార్మికులకు రక్షణ చట్టాలు వచ్చాయన్నారు. గొంతు లేని పేదవాడికి చైతన్యం ద్వారా ప్రశ్నించడం నేర్పింది సిపిఐ అన్నారు. కొన్ని పెద్ద మొత్తాల పై ఆధారపడి పార్టీని నడిపించే స్థాయి నుండి నేడు సిపిఐ సొంత కార్యకర్తలతో పార్టీని నడిపించే స్థాయికి పంజాబ్ జాతీయ మహాసభలు నేర్పించింది అన్నారు. సమాజానికి పార్టీ అవసరం ఉంది కాబట్టే ఇన్ని సంవత్సరాలైనా పార్టీ నడుస్తుందన్నారు. దేశంలోని ప్రజలందరూ ఐక్యంగా ఉన్నారంటే దానికి కారణం లౌకికవాదం అన్నారు. అందుకే రాజ్యాంగంలో లౌకికవాగానికి పెద్ద పీఠ వేశారన్నారు. బిజెపికి చెందిన ఒక మంత్రి తాను గో మాంసం తింటానని చెప్పినప్పటికీ అతనిని ఎవరు విమర్శించడం లేదన్నారు. 90 శాతం మంది బీజేపీ నేతలు గో మాంస వ్యాపారాలు చేసే వాడే అన్నారు. ఇతర మతస్తులను వివాహాలు చేసుకుని సంసారం చేసే వాళ్లే అన్నారు. 400 సంవత్సరాల పాటు దేశాన్ని ముస్లింలు పరిపాలించారని, క్రిస్టియన్లు పరిపాలించారని, అంతమాత్రమైన భారతదేశం ముస్లిం దేశం, క్రిస్టియన్ దేశం అయ్యిందా అని ప్రశ్నించారు. దేశంలో హిందూ మతానికి ప్రమాదం ఉంది బిజెపి, ఆర్ఎస్ఎస్ లతోనే అని అన్నారు ప్రజలు ఐకమత్యంగా ఉన్నారన్నారు. పీర్ల పండుగను హిందువులు, సంక్రాంతిని ముస్లిం రైతాంగం ఐక్యమత్యంతో చేసుకునే సమాజంలో మనం ఉన్నామన్నారు. లేని సమస్యలను సృష్టించి వారి మధ్య గొడవలు పెట్టేందుకు చూస్తుంది బిజెపి నే అని హెచ్చరించారు. హిందూమతంలో తగాదు లేవా అని ప్రశ్నించారు. శైవం, వైష్ణవి పేరుతో తగాదాలు జరగలేదా అని, దేవాలయాలు ఉంచుకోలేదా అని చరిత్రను గుర్తు చేశారు. దేశంలో మను ధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగం గా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశంలో కులాలు, మతాలు అలాగే కొనసాగాలని, సతీసహగమనాలు నేటి సమాజం లో కూడా జరగాలని ఆశిస్తుంది బిజెపిని అని పేర్కొన్నారు. మీరు మతాల పేరుతో భజనలు చేయండి, మేము దోచుకు తింటాము అనే మనుధర్మ శాస్త్ర పద్ధతిలో బిజెపి పాలన సాగిస్తుందన్నారు. 10 సంవత్సరాల బిజెపి పాలనలో ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యా అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగంలో ఒక్క పరిశ్రమలు కూడా తీసుకురాలేదన్నారు. ఇద్దరు గుత్త పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెట్టటమే పరిపాలనగా సాగిస్తున్నారన్నారు.

బ్రిటిష్ వారి కన్నా దారుణంగా బిజెపి నేతలు పాలన సాగిస్తున్నారు. ప్రశ్నించే రచయితలు, కళాకారులపై దాడులు చేయడమే కాకుండా అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలు పాలు చేస్తున్నారన్నారు. బిజెపికి చెందిన కేంద్రమంత్రి కారుతో రైతులను బుద్ధి చెబితే కేసు లేదు, విచారణ లేదన్నారు. ప్రధానమంత్రి మరి దిగజారుడుగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్ వాళ్ల చే తనను హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, తాను బిసి అయినందువలనే చులకనగా విమర్శిస్తున్నారని చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ పార్టీకి 400 సీట్లు ఇస్తే దేశంలో పెద్ద మార్పులు చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. అయితే ప్రజలు బిజెపి మోసాలను గమనించి గతంలో ఉన్న సీట్లు కన్నా తక్కువ సీట్లు ఇచ్చారన్నారు. దీంతో వాళ్లు ఓట్ల జాబితా నుంచి తొలగించడం, టెక్నికల్ గా ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయటం మొదలు పెట్టారని దేశంలో పెద్ద విమర్శలు ఉన్నాయన్నారు. ఒక్కొక్క నియోజకవర్గాల నుండి ప్రతిపక్షాలకు చెందిన 20వేల ఓట్లు తొలగించారంటే బిజెపి పాలకులు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏ స్థాయిలో లోపర్చుకున్నారో అర్థం అవుతుందన్నారు. దేశం మొత్తం ప్రతి ఎన్నికలలో ఇదే పద్ధతిని అనుసరించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజెపికి తలోగ్గి పరిపాలన సాగిస్తున్నారన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్లో రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువ గా వస్తాయని ప్రజలు ఆశించారన్నారు. అయితే కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు అదనంగా ఒక రూపాయి కూడా రాలేదన్నారు. కేవలం అప్పులు మాత్రమే మిగిలాయన్నారు. నదుల అనుసంధానం రాష్ట్రంలో మంచిదన్నారు. అయితే ఆ పేరుతో మధ్యలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు ఇవ్వకుండా నిలిపివేయటం దుర్మార్గమన్నారు. వాటి నిర్మాణానికి ప్రైవేటు భాగస్వామ్యం అనుసంధానించడం వల్ల వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు వారికి అప్పగించడమే అవుతుందన్నారు. రాష్ట్రంలోని ఒక పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఈపాటికి విద్య ప్రైవేట్ ఆధ్వర్యంలో ఉందన్నారు. వైద్య విద్య కూడా ప్రైవేటు చేతుల్లోకి వెళ్ళిపోతుందన్నారు. జీవో నెంబర్ ఒకటి ప్రకారం ప్రైవేట్ కళాశాలలో 25% సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలనే నిబంధన అమలవుతుందా అని ప్రశ్నించారు. కేవలం ఏడాదిన్నర పాలనలోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత వచ్చిందన్నారు.

దీనిని కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం నానా తండాలు పడుతుందన్నారు. సిపిఐ పార్టీ ఎదుగుదలకు ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. పార్టీ చేసిన తీర్మానాలను ప్రతి కార్యకర్త అమలు చేయాలన్నారు. ప్రతి జిల్లాలో వందమంది జనసేవ దండు కార్యకర్తలను తయారు చేయాలన్నారు. డిసెంబర్ 26వ తేదీన తెలంగాణలోని ఖమ్మం పట్టణంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్ వెంకట్రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంతో పాటుగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

కులాల జనాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, సంపదలో వాటా దక్కేలా చర్యలు తీసుకోవాలని, చట్టసభలలో ప్రాతినిధ్యం వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఒంగోలు నగరంలోని పేదలందరికీ నివేశిత స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ స్థలాలలో ఎర్రజెండాలు పాతి, పేదలకు సిపిఐ భూమి పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో సిపిఐ సంతనూతల పాటు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, కొండెపి నియోజకవర్గం కార్యదర్శి లక్ష్మి, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఒంగోలు ప్రాంత సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో లక్ష్యం చేరుకుంటాం

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 23)**

కందుకూరు వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు పట్టణ మరియు మండలాల నాయకులు, కార్యకర్తలుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను సమీక్షించి మండల పట్టణ నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కూటమి ప్రభుత్వం దారాదత్తం చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం లక్ష్యాన్ని చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో పాల్గొంటున్న వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అదే విధంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటెలెక్చువల్ కార్యదర్శిగా ఎన్నికైన కాకర్ల రాజగోపాల్, ఇంచార్జి బుర్రా మధుసూదన్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి




## బద్వేల్ బిఎస్పీ అధ్యక్షుడిగా చందులూరి బ్రహ్మయ్య



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 23)**

పోరుమామిళ్ల పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా చందులూరి బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలలో బిఎస్పీకి మూడవ స్థానం లభించిందంటే ఈ పార్టీకి ఎంత ఆదరణ కలదో తెలుస్తుందన్నారు. కాన్షిరాం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. అంబేద్కర్ సిద్ధాంతాలను దేశంలో ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలన్నారు. బహుజనుల రాజ్యాధికారమే బీఎస్పీ ప్రధాన లక్ష్యం అన్నారు. బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు చందులూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ 85% ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, మిగతా సామాజిక వర్గాలలో వెనుకబడిన వారు ఉన్నారని ఆర్థిక సామాజిక రంగాలలో వారి పురోభివృద్ధి సాధించేందుకు బిఎస్పీ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ఓటును మనం ఇతర పార్టీ అభ్యర్థులకు వేసి మన మహా పురుషులను అవమాన పరుస్తున్నామన్నారు. మన జీవితాలను మనమే పాడు చేసుకుంటున్నామని ఆయన మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చట్టసభల్లో సంపూర్ణ న్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బేబీ, ప్రధాన కార్యదర్శి ఏసోబు, కార్యదర్శి, కోశాధికారి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com